::: " సుందరకాండ పఠనం " - కార్యక్రమ ప్రారంభంలో ... ::: (20.07.2021)

రచన : శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు - గానం : శ్రీ జి. నాగేశ్వర నాయుడు

01. పల్లవి : సీతా సమేత రామ శ్రీరామ । రాతి నాతిఁ జేసిన శ్రీరామ రామ ॥
సీతా సమేత రామ శ్రీరామ । రాతి నాతిఁ జేసిన శ్రీరామ రామ ॥
॥ సీతాసమేత ॥

02. చరణం : ఆదిత్య కులమునందు అవతరించిన రామ ।
కోదండ భంజన రఘుకుల రామ ।
ఆదరించి విశ్వామిత్రు యాగము గాచిన రామ ।
వేద వేదాంతములో వెలసిన రామ ॥ ॥ సీతాసమేత ॥

03. చరణం : బలిమి సుగ్రీవుపాలి నిధానమ రామ ।
ఇల మునుల అభయము ఇచ్చిన రామ ।
జలధినమ్ము మొనను సాధించిన రామ ।
అలరు రావణ దర్పహరణ రామ ॥ ॥ సీతాసమేత ॥

04. చరణం : లాలించి విభీషణుని లంక యేలించిన రామ ।
చాలి శరణాగత రక్షక రామ ।
మేలిమి శ్రీ వేంకటాద్రి మీఁద వెలసిన రామ ।
తాలిమితో వెలయు ప్రతాపపు రామ ॥ ॥ సీతాసమేత ॥

- - -